# సమ్మె సైరన్ మోగించిన ఏఐటీయూసీ..!




- మెడికల్ బోర్డుపై ఏఐటీయూసీ వాదనకు లేబర్ కమిషనర్ స్పందన
- ఆగస్టు 6లోపు డిమాండ్లపై నివేదిక ఇవ్వాలని లేబర్ కమిషనర్ సూచన
- చర్చలు ఫలించకపోతే ఆగస్టు 16 నుంచి నిరవధిక సమ్మె హెచ్చరిక

మెయిన్ పేజీలో


వాస్తవాలు పలుకు DD9 వార్త
తెలుగు దినపత్రిక
హైదరాబాద్
బుధవారం 29-07-2026




# ఎఫ్ఎన్ఎఫ్ అరాచకం

- జనవాడ కేంద్రంగా అక్రమార్కుల భరితేగింపు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- టౌన్ ప్లానింగ్ అధికారులకు మాముల్లిచ్చాం
- మాకేంటి భయం అక్రమమైన కట్టేస్తాం
- వారిచ్చే ప్రణాళికతోనే నిర్మాణం
- ఇటుక పడగానే పేయింట్
- వేగంగా పనులు పూర్తి
- రేపో మాపో ప్రారంభానికి సైతం సిద్ధం

## 111 జివో లో భారీ షెడ్డు అక్రమ నిర్మాణం

నార్సింగి సర్కిల్ లో ఉన్న కొందరు అవినీతి అధికారులు అక్రమార్కులతో కుమ్మక్కై 111 జివో కు తూట్లు పొడుస్తున్నారు,నార్సింగి సర్కిల్ అక్రమార్కులకు అడ్డాగా మారింది.టౌన్ ప్లానింగ్ లో అవినీతి అధికారుల సహకారంతో అడ్డగోలు కట్టడాలు నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్నాయి.ముడుపుల మత్తుకు అలవాటు పడ్డ అవినీతి అధికారుల అండదండలతో అడ్డు అదుపు లేకుండా అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయి ఇక్కడ ప్రభుత్వ నిబంధనలు గాలికొదిలేశారు అధికారులు,నిర్మాణదారులు కుమ్మక్కై నిబంధనలకు పాతరేస్తున్నారు అయినా ఇదేంటని అడిగేవారే కనిపించడం లేదు.ఉన్నతస్థాయి అధికారుల సైతం ఈ దొడ్డివారి వ్యవహారాలపై మౌనంగానే ఉంటున్నట్లు తెలుస్తోంది దీంతో అక్రమార్కులు పెట్రేగిపోతూ అక్రమ కట్టడాలే లక్ష్యంగా ఓ సమాంతర పాలన నడిపిస్తున్నట్టు స్పష్టం అవుతోంది










# ఎఫ్ఎన్ఎఫ్ అరాచకం

## 111 జివో లో భారీ షెడ్డు అక్రమ నిర్మాణం

**నార్సింగి సర్కిల్ లో ఉన్న కొందరు అవినీతి అధికారులు అక్రమార్కులతో కుమ్మక్కై 111 జివో కు తూట్లు పొడుస్తున్నారు,నార్సింగి సర్కిల్ అక్రమార్కులకు అడ్డాగా మారింది.టౌన్ ప్లానింగ్ లో అవినీతి అధికారుల సహకారంతో అడ్డగోలు కట్టడాలు నిర్మాణాలు పూర్తి సుకుంటున్నాయి.ముడుపుల మత్తుకు అలవాటు పడ్డ అవినీతి అధికారుల అండదండలతో అడ్డు అదుపు లేకుండా అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయి ఇక్కడ ప్రభుత్వ నిబంధనలు గాలికొదిలేశారు అధికారులు,నిర్మాణదారులు కుమ్మక్కై నిబంధనలకు పాతరేస్తున్నారు అయినా ఇదేంటని అడిగేవారే కనిపించడం లేదు.ఉన్నతస్థాయి అధికారుల సైతం ఈ దొడ్డివారి వ్యవహారాలపై మౌనంగానే ఉంటున్నట్లు తెలుస్తోంది దీంతో అక్రమార్కులు పెట్రేగిపోతూ అక్రమ కట్టడాలే లక్ష్యంగా ఓ సమాంతర పాలన నడిపిస్తున్నట్టు స్పష్టం అవుతోంది**

**డిడి9 వార్త స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ విభాగం,హైదరాబాద్:**

నార్సింగి సర్కిల్ పరిధిలోని జన్వాడ లో హైదరాబాద్ నుండి శంకరపల్లి వెళ్లే ప్రధాన రహదారి కుడి వైపున ఎఫ్ ఎన్ ఎఫ్(ఫన్ అండ్ ఫ్యూరియస్)వారు 111 జివో చట్టాన్ని ఉల్లంఘించి భారీ షెడ్డు అక్రమ నిర్మాణం జరుపుతున్నారు,అలాగే వీకే కన్స్ట్రక్షన్స్ కంపెనీ ఫార్చ్యూన్ టవర్స్ ఎదురుగా షెడ్డు అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు కొందరు అవినీతి టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణదారుల వద్ద ముడుపులు పుచ్చుకుని అక్రమ నిర్మాణ దారులకు అండగా ఉంటూ ఉన్నతాధికారుల దృష్టి మళ్లించేందుకు ఇటుక పడగానే పేయింట్ వేయించి వేగంగా పనులు పూర్తి చేసుకోవడానికి అడ్డమైన సలహాలు ఇస్తూ రేపో మాపో ప్రారంభం చేయించేందుకు టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందించారనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి, అధికారుల కనుసన్నల్లోనే బహిరంగంగా అడ్డగోలు నిర్మాణాలు చేపడుతున్న నిర్మాణ దారులు తగ్గేదెలేదన్నట్టుగా దూకుడుగా వ్యవహరిస్తున్నారు అధికారులతో మాట్లాడుకున్నాకే వారిని కలిసి కావాల్సినంత ఇచ్చిన తరువాతనే నిర్మాణాలు చేపడుతున్నామని నిర్మాణ దారులు బహిరంగంగా చెప్పడం విశేషం మామూళ్లు ఇచ్చేశాం మాకెందుకు భయం ఎవరైనా వచ్చిన అధికారుల చెప్పిన సూత్రం పాటిస్తే పనైనట్టే అని అందుకే ఇటుక పేరవగానే కలర్ లు వేయడం ఎవరైనా వచ్చి అడిగితే అనుమతులు ఉన్నాయని బుకాయించడం వంటివి అధికారుల ఇచ్చిన శిక్షణేనని వారు చెప్పడం విశేషం అధికారుల పై వచ్చే ఆరోపణలకు ఆజ్యం పోసినట్లు గా వ్యవహరిస్తున్న అధికారుల తీరు వారి భాధ్యతారాహిత్యానికి నిదర్శనం నిలుస్తున్నాయి అంటున్నారు నిపుణులు.నిర్మాణ దారులకు అనుగుణంగానే టౌన్ ప్లానింగ్ లోని కొందరు అవినీతి అధికారులు సైతం తేలుకుట్టిన దొంగలు మాదిరిగానే మౌనంగానే ఉంటున్నట్లు తెలుస్తోంది.నార్సింగి సర్కిల్ పరిధిలో 111 జివో ను ఉల్లంఘించి అనేక అక్రమ కట్టడాల నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నా పట్టించుకునే వారే లేరు ఒక్కో అక్రమ కట్టడానికి ఒక్కో రేట్ ఒప్పందాలు చేసుకొని అవినీతి పరులు మౌనంగా వహిస్తున్నారనే ఆరోపణలు తీవ్రంగానే ఉన్నాయి కేవలం మామూళ్లు ఇస్తే చాలు నిబంధనలు అనుమతులు లాంటి ప్రక్రియలను ఇక్కడ పెద్దగా పరిగణనలోకి తీసుకోరట అందుకే నిర్మాణదారులు సైతం మామూళ్లు ఇచ్చామనే ధీమాతో అవినీతి అధికారులను తమ జేబుల్లో కర్ఛీఫ్ ల మాదిరిగా చూస్తుండడం గమనార్హం.అసలు ముడుపులు ఇచ్చాక అవినీతి పరులు తీసుకున్నాక అనుమతులు అవసరం ఏముంటుందని నిర్మాణదారులు చేస్తున్న అహంకారపూరితమైన వ్యాఖ్యలు టౌన్ ప్లానింగ్ పనితీరుని ప్రశ్నార్థకంలో పడేస్తున్నాయి అంతేకాదు అక్రమ నిర్మాణాలు మాటున లక్షల రూపాయలు చేతులు మారుతుండడంతో నిర్మాణదారులు చెపట్టిన అక్రమ కట్టడాలు ఉన్నతాధికారుల దృష్టికి వస్తే కూల్చివేస్తారనే భయం ఏ ఒక్కరిలో లేకపోవడంని బట్టి చూస్తుంటే అర్థం అవుతుంది అధికారులు నిర్మాణ దారులకు ఇచ్చిన బరోసా ఎంత గొప్పదో

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియ 71 శాతం పూర్తి

- **మిగిలిన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేస్తాం**
- **శంకర్‌పల్లి మునిసిపల్ కమిషనర్ యోగేష్**

**శంకర్‌పల్లి, జులై 28 (డీడీ9 వార్త):**శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ 71 శాతం పూర్తయిందని మున్సిపల్ కమిషనర్ యోగేష్ మంగళవారం తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాల సేకరణ, పరిశీలన, నమోదు ప్రక్రియను కొనసాగిస్తున్నారని చెప్పారు. ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని కమిషనర్ వెల్లడించారు. ఇప్పటికే 71 శాతం నమోదు పూర్తయ్యాయని, మిగిలిన ప్రక్రియను కూడా నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.శంకర్ పల్లి రెండు కంపెనీ లు బిడిఎల్ ఓడిఎల్ కంపెనీ లలో పనిచేసేందుకు లేబర్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారి జాబితా తీసుకోవడం కష్టమైనదని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా సేకరించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు కూడా అధికారులకు అవసరమైన సహకారం అందిస్తున్నారని తెలిపారు మున్సిపాలిటీ పరిధిలోని సంబంధిత అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేస్తూ మిగిలిన నమోదు కార్యక్రమాలను పూర్తి చేస్తున్నారని కమిషనర్ యోగేష్ తెలిపారు. ప్రజల సహకారంతో ఎస్ఐ ఆర్ ప్రక్రియను పూర్తిస్థాయిలో విజయవంతంగా పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

